




# బిజినెస్ స్ట్రీట్.. కిర్రాక్ స్టార్స్

వాళ్లంతా యువకులు. అందరూ 40లు దాటని వారే. గత దశాబ్దకాలంగా సాంకేతిక రంగంలో వచ్చిన మార్పులను అందిపుచ్చుకుని వినియోగదారులకు వినూత్న సేవలు అందిస్తున్నారు. మరోవైపు పెట్టుబడిదారులకు లాభాల రుచి చూపిస్తున్నారు. ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్ఎంసీజీ) రంగం కావచ్చు, నేరుగా కస్టమర్లకు సేవలందించే డీ2సీ రంగం కావచ్చు. రంగమేదైనా ఈ ఆంత్రప్రెన్యూర్లు వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. 'ఔరా!' అనిపిస్తున్నారు. అప్పటికే నడుస్తున్న వ్యాపారానికి కొత్త హంగులు జోడిస్తున్న కొందరు ఆంత్రప్రెన్యూర్లు కూడా ఉన్నారు. అలాంటి వాళ్లు కొంతమంది సృష్టించిన మెరుపులే ఇవి...

... ✍ డాక్టర్ పార్థసారథి చిరువోలు